సొంతూరికి సబిత చేయూత

చేవెళ్ల: మంత్రి సబితారెడ్డి సొంత ఊరికి నిధులను కేటాయిస్తూ అభివృద్ధికి కృషి చేస్తున్నారు. ఇందులో భాగంగా బుధవారం రాత్రి ఆమె గ్రామంలో పర్యటించి అభివృద్ధి పనులను పరిశీలించారు. మంత్రి ఇంటింటి వద్ద ఆగి వారిని అప్యాయంగా పేరుతో పిలుస్తూ పలకరించారు. వృద్ధులతో మాట్లాడి పెన్షన్‌లు వస్తున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. గ్రామస్తులు చెప్పిన పలు సమస్యలపై అక్కడి నుంచే సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..

మూడున్నకోట్ల నిధుల ఎన్‌సీసీ సంస్థ ద్వారా కేటాయించి గ్రామంలో మొత్తం సీసీ రోడ్లు వేయిస్తున్నట్లు చెప్పారు. ఈ సీసీ రోడ్లతో గ్రామానికి ఒక కొత్త కళ వస్తుందని చెప్పారు. ఇప్పటికే గ్రామానికి అరబిందో కంపెనీ సహకారంతో సీఎస్‌ఆర్ నిధులు దాదాపు కోటి రూపాయలతో పాఠశాలకు అదనపు తరగతి గదులు, మరుగుదొడ్లు, పర్నీచర్ , పలు రకాల సౌకార్యలును కల్పించడం జరిగిందన్నారు. దీంతో పాటు విద్యాశాఖ తరపున ప్రత్యేకంగా లైబ్రరీ, రీడింగ్ రూమ్‌లను ఏర్పాటు చేయించినట్లు చెప్పారు. మన ఊరు– మన బడి కింది రూ.26లక్షలతో అదనపు గదులు నిర్మించడం జరిగిందని చెప్పారు. పిల్లలు ఆడుకోవటానికి పార్కు, ఓపెన్ జిమ్‌లను సైతం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. గ్రామంలో పర్యటిస్తున్న సమయంలో పలువురు ప్రజలు గృహలక్ష్మి పథకం కింద ఇళ్లు మంజూరు చేయాలని కోరగా మంత్రి సానుకూలంగా స్పందించారు. ఆమె వెంట గ్రామ నాయకులు గోపాలకృష్ణ, నాగార్జున్‌రెడ్డి, మల్లారెడ్డి, నాగులు, కుమార్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.


కౌకుంట్లలో పర్యటిస్తున్న మంత్రి సబితారెడ్డి

క్రీడలతో ఆరోగ్యం మెరుగు



విజేత జట్టుకు బహుమతి అందజేస్తున్న పర్వతాలు

సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు పర్వతాలు

మొయినాబాద్: క్రీడలతో ఆరోగ్యం మెరుగుపడుతోందని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు పానుగంటి పర్వతాలు అన్నారు. రెండు నెలలుగా నిర్వహిస్తున్న ఎంపీఎల్ సీజన్–5 క్రికెట్ టోర్నమెంట్ గురువారం ముగిసింది. టోర్నమెంట్‌లో 12 జట్లు పాల్గొన్నాయి. మస్కట్ ఎలెవెన్, ఇమామ్ కన్‌స్ట్రక్షన్ జట్లు ఫైనల్‌కు చేరాయి. ఫైనల్ మ్యాచ్‌లో ఇమామ్ కన్‌స్ట్రక్షన్ జట్టు విజయం సాధించింది. సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు పర్వతాలు ముఖ్యఅతిథిగా హాజరై బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యువత క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలన్నారు. ఇలాంటి టోర్నమెంట్లు క్రీడాకారుల ప్రతిభను పెంచుకోవడానికి ఉపయోగపడతాయని సూచించారు. కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి శ్రీనివాస్, నాయకులు కిషన్‌రావు, జంగయ్య, చంటి తదితరులు పాల్గొన్నారు.

పద్నాలుగేళ్లుగా ప్రహరీకే పరిమితం

- అభివృద్ధికి నోచుకోని మినీస్టేడియం
- క్రీడాకారులకు అందుబాటులోకి రానివైనం
- పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు


ప్రహరీ నిర్మాణం పూర్తయిన మినీస్టేడియం

మొయినాబాద్: క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని, గ్రామానికో క్రీడామైదానం ఏర్పాటు చేస్తున్నామని ప్రభుత్వం గొప్పలు చెబుతున్నా క్షేత్రస్థాయిలో మాత్రం పరిస్థితి అందుకు భిన్నంగా ఉంది. పద్నాలుగేళ్ల క్రితం నిర్మించిన మినీస్టేడియం ప్రహరీ గోడకే పరిమితమైంది. అభివృద్ధికి నోచుకోక.. క్రీడాకారులకు అందుబాటులోకి రాకుండా పోయింది. క్రీడలు, క్రీడాకారుల అభివృద్ధిపై ప్రసంగాలు చేసే అధికారులు, ప్రజా ప్రతినిధులు మాత్రం ఈ మినీ స్టేడియాన్ని పట్టించుకోవడం లేదు. మొయినాబాద్ మండలం సమీపంలో మినీస్టేడియం ఏర్పాటుకు 2009లో అప్పటి ప్రభుత్వం పెద్దమంగళారం రెవెన్యూలోని సర్వే నంబర్ 356, 359లో 5 ఎకరాల ప్రభుత్వ భూమిని కేటాయించింది. మినీస్టేడియం నిర్మాణానికి రూ.40 లక్షల నిధులను కూడా మంజూరు చేసింది. ఆ నిధులతో చుట్టూ ప్రహరీ గోడను నిర్మించారు. అక్కడితో పనులు నిలిపేశారు.

వినియోగంలోకి రాని వైనం

మొయినాబాద్‌లో నిర్మించిన మినీస్టేడియం పద్నాలుగేళ్లగా వినియోగంలోకి రాలేదు. ప్రహరీ గోడ మాత్రమే నిర్మించి వదిలేయడంతో మైదానం క్రీడలకు అనుకూలంగా లేదు. మైదానంలోని గుంతలు ఉండడంతో వాటిని చదును చేయకుండా వదిలేశారు. క్రీడాకారులకు భవనం, చూసేవారికి పెవిలియన్ నిర్మించలేదు. దీంతో అక్కడ క్రీడాకారులు ఆడే పరిస్థితి లేదు.

ప్రైవేట్ మైదానాలకు క్రీడాకారులు..

క్రీడాకారులు ప్రైవేట్ మైదానాలకు వెళ్తున్నారు. ఇటీవలి మండలంలో ప్రైవేటు క్రీడామైదానాలు విపరీతంగా పెరిగాయి. వాటిలో ఆడేందుకు క్రీడాకారులు రూ.5–10 వేలు చెల్లింస్తున్నారు. డబ్బులు కట్టలేని పరిస్థితిలో ఉన్న పేద కుటుంబాలకు చెందిన క్రీడాకారులు తమ క్రీడలను కొనసాగించలేక పోతున్నారు.

పట్టించుకోని ప్రజాప్రతినిధులు, అధికారులు

క్రీడాకారులకు మినీస్టేడియం అందుబాటులోకి తేవాలనే ఆకాంక్షతో అప్పటి ప్రభుత్వం నిధులు కేటాయించి కొంత వరకు పనులు చేపట్టిన ఆ తరువాత వచ్చిన బీఆర్‌ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదు. రాష్ట్రం ఏర్పడి సుమారు పదేళ్లు కావస్తున్నా మినీస్టేడియం అభివృద్ధికి ప్రభుత్వం నిధులు మంజూరు చేయలేదు. స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు సైతం తమకేమి పట్టనట్లుగా మిన్నకుండిపోయారు.

మినీస్టేడియాన్ని అందుబాటులోకి తేవాలి



క్రీడాకారులను ప్రోత్సహిస్తున్నామని ప్రభుత్వం పదే పదే చెబుతుంది. కానీ, గ్రామీణ ప్రాంతంలోని క్రీడాకారుల కోసం మినీస్టేడియాన్ని అందుబాటులోకి తేవడం లేదు. ఇప్పటికే ప్రహరీ నిర్మాణం పూర్తయింది. కావునా, మరికొన్ని నిధులు కేటాయిస్తే మినీస్టేడియాన్ని అందుబాటులోకి తీసుకురావచ్చు.

– కేబుల్ రాజు, మొయినాబాద్

అభివృద్ధి చేయిస్తాం



క్రీడలు, క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ప్రతి గ్రామంలో క్రీడామైదానాలు ఏర్పాటు చేస్తుంది. మొయినాబాద్ మండల కేంద్రంలో మినీస్టేడియం నిర్మాణం అర్ధాంతరంగా నిలిచిపోవడంతో అభివృద్ధికి నోచుకోలేదు. ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి త్వరలోనే అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తాం.

– గునుగుర్తి నక్షత్రం, ఎంపీపీ, మొయినాబాద్

గుర్తు తెలియని వాహనం ఢీకొని యువకుడి మృతి

కొత్తూరు: గుర్తుతెలియని వాహనం ఢీకొని ఓ యువకుడు మృతి చెందిన ఘటన కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని తిమ్మాపూర్‌లో జాతీయ రహదారి చేగూరు కూడలీ వద్ద గురువారం చోటు చేసుకుంది. ఎస్‌ఐ శంకర్ వివరాల ప్రకారం.. షాబాద్ మండలం కేసారానికి చెందిన సందీప్(25) హైదరాబాద్‌లో నివాసం ఉంటూ కారు డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. ఈ నెల 12న గ్రామంలో తమ బంధువుల అంత్యక్రియలకు హాజరై తిరిగి బైకుపై హైదరాబాద్‌కు బయలుదేరాడు. మార్గమధ్యలో తిమ్మాపూర్ వద్ద జాతీయ రహదారి చేగూరు కూడలీ వద్దకు రాగానే వెనకాల నుంచి వేగంగా వచ్చిన గుర్తు తెలియని వాహనం ఢీకొని సందీప్ అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న పోలీసులు బంధువులకు సమాచారం ఇచ్చి పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని షాద్‌నగర్ కమ్యూనిటీ ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్‌ఐ తెలిపారు

రైతు ద్రోహి రేవంత్‌రెడ్డి

ఎమ్మెల్యే కాలె యాదయ్య


రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేస్తున్న ఎమ్మెల్యే, నాయకులు

చేవెళ్ల: రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ వద్దు అంటూ అనుచిత వ్యాఖ్యలు చేసిన రైతు ద్రోహి పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి అని ఎమ్మెల్యే కాలె యాదయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం పార్టీ ఆదేశాల మేరకు చేవెళ్ల, శంకర్‌పల్లి మండల కేంద్రాల్లో రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసి నిరసనలు తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు రైతులను చులకనగా చూస్తున్నాయని వాపోయారు. సీఎం కేసీఆర్ రైతు ఉన్నతికి రైతుబంధు, రైతుబీమా పథకాలు ప్రవేశపెట్టారన్నారు. రైతులకు ఉచిత కరెంట్ ఇస్తే తప్పా.. కరెంట్ 3 గంటలు ఇస్తే సరిపోతుందని రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు సరికాదన్నారు. రేవంత్‌రెడ్డికి రైతులే సరైన గుణపాఠం చెబుతారని మండిపడ్డారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్‌పార్టీ నాయకులు రమణారెడ్డి, ప్రభాకర్, నర్సింలు, రాంరెడ్డి సాయినాథ్, వెంకటేశ్, రాజు, జైపాల్‌రెడ్డి, రాఘవేందర్, రాంప్రసాద్, నరేందర్, శంకర్‌పల్లి నాయకులు ఎంపీపీ గోవర్ధన్‌రెడ్డి, సాత ప్రవీణ్, పాపారావు, వాసుదేవ్‌కన్న, కార్యకర్తలు పాల్గొన్నారు.

యువకుడు అదృశ్యం


సొహేల్ షరీఫ్(ఫైల్)

పహాడీషరీఫ్: యువకుడు అదృశ్యమైన ఘటన పహాడీషరీఫ్ పోలీస్‌స్టేషన్ పరిధిలో గురువారం చోటు చేసుకుంది. ఎస్సై వెంకటేశ్వర్లు తెలిపిన వివరాల ప్రకారం.. పహాడీషరీఫ్‌కు చెందిన మహ్మద్ సొహేల్ షరీఫ్(22) 9వ తేదీన తెల్లవారు జామున ఇంట్లో చెప్పకుండా బయటకు వెళ్లి తిరిగి రాలేదు. ఆచూకీ కోసం ఎంత వెతికినా ఫలితం లేదు. దీంతో అతని తల్లి మహమూనా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

మహిళపై రౌడీషీటర్ అసభ్యప్రవర్తన

- పోలీసులకు ఫిర్యాదు
- పురుగుల మందు తాగి మహిళ ఆత్మహత్యాయత్నం
- హుటాహుటిన ఆస్పత్రికి తరలించిన పోలీసులు


చికిత్సపొందుతున్న బాధితరాలు పుణ్యవతి

నందిగామ: ఓ మహిళపై అసభ్యప్రవర్తించిన ఓ రౌడీషీటర్‌తో పాటు మరో ఇద్దరిపై కేసు నమోదైన ఘటన నందిగామ పోలీస్ స్టేషన్‌లో గురువారం చోటు చేసుకుంది. ఇన్‌స్పెక్టర్ సురేష్ కథనం ప్రకారం వివరాలు.. మండలంలోని మోదళ్లగూడ గ్రామానికి చెందిన కటికె పుణ్యవతి తన భర్త, పిల్లలతో కలిసి తల్లిగారి ఇంట్లో ఉంటుంది. బుధవారం పని నిమిత్తం బయటకు వెళ్లి మధ్యాహ్నం ఇంటికి వెళ్లిన పుణ్యవతి ఇంట్లో తన తల్లితో పాటు మరో వ్యక్తి లక్ష్మయ్యగౌడ్ అసభ్యకరమైన స్థితిలో కనపడ్డారు. దీంతో మనస్తాపానికి గురైన పుణ్యవతి పురుగుల మందు తాగడానికి ప్రయత్నించగా గ్రామస్తులు అడ్డుకున్నారు. లక్ష్మయ్యగౌడ్‌తో పాటు తనతల్లికి గ్రామానికి చెందిన రౌడీషీటర్ యాదగిరిరెడ్డితో కూడా అక్రమ సంబంధం కొనసాగుతుంది. వీరు తనను కూడా వేధిస్తున్నారని, తల్లి కూడా వారికి సహకరిస్తుందని బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసిన ఇన్‌స్పెక్టర్ సురేష్ గురువారం సాయంత్రం విచారణ నిమిత్తం మోదళ్లగూడ గ్రామానికి చేరుకున్నారు. విచారణ చేస్తున్న సమయంలో తల్లికూతుళ్ల మధ్య తలెత్తిన వివాదంతో మనస్తాపానికి గురై పుణ్యవతి పురుగుల మందు సేవించింది. ఇది గమనించిన పోలీసులు హుటాహుటిన సదరు మహిళను షాద్‌నగర్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కాగా, ఈ విషయమై రౌడీషీటర్ యాదగిరిరెడ్డి, లక్ష్మయ్యగౌడ్, బాధితురాలి తల్లి సక్కుబాయిపై కేసు నమోదు చేసినట్లు ఇన్‌స్పెక్టర్ సురేష్ తెలిపారు.

‘కుష్టు’ నివారణకు ప్రత్యేక చర్యలు

- జిల్లా అధికారి డాక్టర్ అరుణ
- కుష్టు వ్యాధిపై అవగాహన సదస్సు


పాదరక్షలను అందజేస్తున్న జిల్లా లెప్రసీ అధికారి డాక్టర్ అరుణ

షాద్‌నగర్: కుష్టు వ్యాధి నివారణకు అందరూ కృషి చేయాలని జిల్లా లెప్రసీ అధికారిణి డాక్టర్ అరుణ అన్నారు. గురువారం పట్టణంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అసిస్టెంట్ పారామెడికల్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నిర్వహించిన కుష్టు వ్యాధిపై అవగాహన సదస్సులో ఆమె మాట్లాడారు. కుష్టు వ్యాధి మైక్రో బ్యాక్టీరియం లెప్రే అనే సూక్ష్మక్రిమి ద్వారా సోకుతోందని చెప్పారు. ఈ వ్యాధి సోకిన వారికి స్పర్శ కోల్పోవడంతో పాటు చర్మం మొద్దుబారడం, చర్మంపై ఎరుపు, తెలుపు రంగుల మచ్చలు ఏర్పడుతాయని పేర్కొన్నారు. ఇది వంశపార్యపరంగా మరొకరికి సోకుతుందన్నారు. ఈ వ్యాధి సోకిన వారికి కనుబొమ్మలు రాలిపోవడం, చేతులు, కాళ్లలో తిమ్మిర్లు, పళ్ల, బొబ్బలు, ఒంటిపై గడ్డలు కాయలు, ముక్కు నుంచి రక్తం రావడం వంటి లక్షణాలు ఉంటాయన్నారు. ఇలాంటి లక్షణాలు ఉన్నవారు వెంటనే సమీపంలో ఉన్న ప్రభుత్వ ఆస్పత్రికి వెళ్లి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. కుష్టు వ్యాధి నివారణ కోసం వైద్య ఆరోగ్య శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టిందని ఆమె వివరించారు. కుష్టు వ్యాధిగ్రస్తులను గుర్తించి వారికి ఉచితంగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో మందులను అందజేస్తున్నట్లు తెలిపారు. ఆరునెలల నుంచి ఏడాది వరకు మందులు వాడితే ఈ వ్యాధి పూర్తిగా నయం అవుతుందని తెలిపారు. ఈ వ్యాధితో అంగవైకల్యం ఏర్పడితే శస్త్ర చికిత్స చేయవచ్చని చెప్పారు. కుష్టు వ్యాధి నివారణకు సమాజంలో అన్ని వర్గాల ప్రజలు కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా కుష్టు వ్యాధిగ్రస్తులకు పాదరక్షలు, మందుల కిట్లను ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ శ్రీనివాసులు, డాక్టర్ సాథక్, పారామెడికల్ అధికారిణి సులోచన, శ్రీనివాస్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, చంద్రశేఖర్ ఆజాద్, వెంకటేశ్వర్లు, బాబురావు,శిరీష పాల్గొన్నారు.

ఎక్సైజ్ పోలీసుల దాడులు


బెల్లం పానకాన్ని పారబోస్తున్న పోలీసులు

యాచారం: మండలంలోని తక్కళ్లపల్లి తండాలో గురువారం ఇబ్రహీంపట్నం ఎక్సైజ్ పోలీసులు దాడులు నిర్వహించారు. తండాల్లో నాటు సారా తయారీ చేస్తున్నట్లు సమాచారం మేరకు సీఐ శ్రీనువాస్‌రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు పలు ఇళ్లల్లో, వ్యవసాయ బావుల వద్ద దాడులు నిర్వహించి 300 లీటర్ల బెల్లం పానకాన్ని స్వాధీనం చేసుకొని పారబోశారు. మళ్లీ నాటుసారా తయారీ చేస్తే కేసులు నమోదు చేసి జైలుకు పంపిస్తామని సీఐ హెచ్చరించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జగదీష్ ఉన్నారు.

మూడు ద్విచక్ర వాహనాల సీజ్

అబ్దుల్లాపూర్‌మెట్: నంబర్ ప్లేట్లు, సరైన పత్రాలు లేకుండా నడుపుతున్న మూడు ద్విచక్ర వాహనాలను అబ్దుల్లాపూర్‌మెట్ పోలీసులు గురువారం సీజ్ చేశారు. స్థానిక సీఐ మన్మోహన్ ఆదేశాల మేరకు గురువారం పోలీస్‌స్టేషన్ పరిధిలో స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా వాహనాలు తనిఖీ చేసినట్లు ఎస్‌ఐ కరుణాకర్‌రెడ్డి పేర్కొన్నారు. పత్రాలు, నంబర్ ప్లేట్లు లేని వాహనాలను సీజ్ చేసినట్లు తెలిపారు. వాహనాలకు సంబంధించిన ధ్రువీకరణ పత్రాలు, నంబర్ ప్లేట్లు తప్పనిసరిగా ఉండాలని, లేని పక్షంలోవాహనాలను సీజ్ చేయడంతో పాటు వ్యక్తులపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

ఇంటి పన్నుల తగ్గింపుపై మంత్రి మోసం

- డీసీసీ అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి
- మీర్‌పేట కార్పొరేషన్ కార్యాలయం ఎదుట కాంగ్రెస్ ధర్నా


ధర్నాలో మాట్లాడుతున్న డీసీసీ అధ్యక్షుడు నర్సింహారెడ్డి

మీర్‌పేట: కార్పొరేషన్‌లో ఇంటి పన్నులు తగ్గిస్తామని హామీ ఇచ్చి మంత్రి సబితారెడ్డి మోసం చేశారని రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చల్లా నర్సింహ రెడ్డి ఆరోపించారు. మీర్‌పేటలో పెరిగిన ఇంటి పన్నులకు వ్యతిరేకంగా గురువారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జిల్లెలగూడ నుంచి కార్పొరేషన్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి ధర్నా చేపట్టారు. ధర్నాకు ముఖ్యఅతిథిగా హాజరైన నర్సింహారెడ్డి మాట్లాడారు. ఇంటి పన్నులను తగ్గిస్తామని గతంలో మంత్రి కౌన్సిల్ సమావేశంలో, కాలనీల సంక్షేమ సంఘాల ప్రతినిధులతో జరిగిన సభలోనూ హామీ ఇచ్చి ప్రజలను మభ్యపెట్టారని దుయ్యబట్టారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను గెలిచిన తరువాత పార్టీ మారిన మంత్రి హామీలను మరిచిపోయారని, తన రాజకీయ స్వార్థం కోసమే పార్టీ మారడం జరిగిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్పొరేషన్ సిబ్బంది పన్నులు కట్టకపోతే నల్లా, డ్రైనేజీ, విద్యుత్ కనెక్షన్‌లు కట్ చేస్తామని ప్రజలను బెదిరింపులకు గురిచేస్తున్నారని మండిపడ్డారు. ఇద్దరు కార్పొరేటర్లు ఉన్న కాంగ్రెస్ పార్టీ పన్నులపై పోరాటం చేస్తుంటే, 16 మంది ఉన్న బీజేపీ స్పందించడం లేదని, బీజేపీ–బీఆర్‌ఎస్ రెండు పార్టీలు ఒకే గూటి పక్షులని ఆయన విమర్శించారు. ప్రజా సమస్యలపై పోరాటాలు చేస్తుంటే పోలీసులు అడ్డుకుని ఇబ్బందులకు గురిచేయడం సరికాదన్నారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీఫ్లోర్ లీడర్ జంగారెడ్డి, కార్పొరేటర్లు కవితాబాల్‌రెడ్డి, మౌనిక శ్రీశైలం, నాయకులు సురేందర్‌రెడ్డి, యా దయ్య, హైమద్‌భాయ్, వెంకటేష్‌గౌడ్, వెంకటేష్ గౌడ్, మల్లారెడ్డి, భూపాల్‌రెడ్డి, శ్రీనివాస్, మాధవాచారి, అరుణాదేవి, ఎన్‌ఎస్‌యూఐ నేతలు ఉన్నారు.

సాక్షి
రంగారెడ్డి
శుక్రవారం । 14 । జూలై । 2023



ప్రహరీకే పరిమితం

క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని ప్రభుత్వం గొప్పలు చెబుతున్నా క్షేత్రస్థాయిలో మాత్రం అందుకు భిన్నంగా ఉంది. 8లో▸



క్రీడలతో ఆరోగ్యం మెరుగు

క్రీడలతో ఆరోగ్యం మెరుగుపడుతుందని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు పానుగంటి పర్వతాలు అన్నారు. 8లో▸



ఇంటి పన్నుల తగ్గింపుపై..

కార్పొరేషన్‌లో ఇంటి పన్నుల తగ్గింపుపై మంత్రి మోసం చేశారని డీసీసీ అధ్యక్షుడు చల్లా నర్సింహ రెడ్డి ఆరోపించారు. 8లో▸

న్యూస్‌రీల్

షాద్‌నగర్ ఏసీపీగా రంగస్వామి



షాద్‌నగర్: ఏసీపీగా రంగస్వామిని నియమిస్తూ డీజీపీ అంజనీ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో డీఎస్పీగా విధులు నిర్వహిస్తున్న రంగస్వామి.. షాద్‌నగర్ ఏసీపీగా బదిలీపై రానున్నారు. షాద్‌నగర్ ఏసీపీగా విధులు నిర్వహించిన కుషాల్కర్‌కు ఇంకా పోస్టింగ్ ఇవ్వలేదు.

ఆగస్టు 13న యాదవ యుద్ధభేరి



సభాస్థలిని పరిశీలిస్తున్న చలకాని వెంకట్ యాదవ్ తదితరులు

హుడాకాంప్లెక్స్: రానున్న ఎన్నికల్లో అన్ని పార్టీలు యాదవులకు 22 ఎమ్మెల్యే సీట్లు ఇవ్వాలని యాదవ విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షుడు చలకాని వెంకట్‌యాదవ్ డిమాండ్ చేశారు. గురువారం సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలోని సభా స్థలాన్ని ఆయన పరిశీలించి మాట్లాడారు. జనాభాలో 50 శాతానికి పైగా ఉన్న బీసీలకు తగిన ప్రాధాన్యత ఇవ్వడం లేదని, 18 శాతం ఉన్న యాదవులకు జనాభా ప్రాతిపదికన 22 ఎమ్మెల్యే సీట్లు, మూడు లోక్‌సభ, రెండు రాజ్యసభ, ఏడు ఎమ్మెల్సీ సీట్లు అన్ని పార్టీలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాజ్యాధికారంతోనే గుర్తింపు, అభివృద్ధి సాధ్యమన్నారు.

రేపు స్థాయీ సంఘాల సమావేశం

సాక్షి, రంగారెడ్డి జిల్లా: జిల్లా ప్రజాపరిషత్ స్థాయీ సంఘాల సమావేశం ఈ నెల 15న ఉదయం 11 గంటలకు ఖైరతాబాద్‌లోని జెడ్పీ సమావేశ మందిరంలో నిర్వహించనున్నట్లు సీఈఓ దిలీప్‌కుమార్ తెలిపారు. ఈ మేరకు ఆయన గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. మహిళా సంక్షేమం, గ్రామీణాభివృద్ధి, సాంఘిక సంక్షేమం, విద్యా, వైద్య సేవలు, వ్యవసాయం, ప్రణాళిక, పనులు, ఆర్థిక (స్థాయి సంఘం-1) సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. సంబంధిత శాఖల అధికారులు సమగ్ర వివరాలతో హాజరు కావాలని సూచించారు.

రేపు గురుకులాల్లో ఇంటర్ స్పాట్ అడ్మిషన్లు

మొయినాబాద్: ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోని సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలల్లో ఇంటర్‌లో మిగిలిపోయిన సీట్ల భర్తీకి ఈనెల 15న స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు ప్రాంతీయ సమన్వయాధికారి శారద గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. శంకర్‌పల్లి, చేవెళ్ల, బంట్వారం, పరిగి, కొడంగల్, పెద్దేముల్ గురుకులాల్లో ఎంపీసీ, బైపీసీ, ఎంఈసీ, టీఎస్‌టీటీ (ఒకేషనల్) గ్రూపుల్లో మిగిలిపోయిన సీట్లను స్పాట్ అడ్మిషన్ ద్వారా భర్తీ చేస్తామన్నారు. 2022-23 విద్యా సంవత్సరంలో పదోతరగతి పూర్తి చేసిన విద్యార్థినీ, విద్యార్థులు ఈ నెల 15న ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు వికారాబాద్ జిల్లా బూర్గుపల్లిలో ఉన్న మోమిన్‌పేట్ గురుకుల పాఠశాలలో జరిగే స్పాట్ అడ్మిషన్స్‌కు హాజరుకావాలని కోరారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.


రిటర్నింగ్ ఆఫీసర్ల నియామకం

సాక్షి, రంగారెడ్డి జిల్లా: సాధారణ ఎన్నికలకు ఎన్నికల కమిషన్ ముమ్మర ఏర్పాట్లు చేస్తుంది. ఇప్పటికే ఈవీఎంల పనితీరును ఆయా రాజకీయ పార్టీల సమక్షంలో పునఃపరిశీలించిన కమిషన్ తాజాగా నియోజకవర్గాల వారీగా రిటర్నింగ్ అధికారులను నియమించింది. ఇబ్రహీంపట్నం, రాజేంద్రనగర్, చేవెళ్ల, షాద్‌నగర్, కల్వకుర్తి నియోజక వర్గాలకు అదే డివిజన్లకు సంబంధించిన ఆర్డీఓలను రిటర్నింగ్ ఆఫీసర్లుగా నియమించింది. మహేశ్వరం నియోజక వర్గానికి కందుకూరు ఆర్డీఓను, శేర్‌లింగంపల్లి, ఎల్బీనగర్ నియోజకవర్గాలకు జీహెచ్‌ఎంసీ పరిధిలోని ఆయా జోనల్ కమిషనర్లను రిటర్నింగ్ అధికారులుగా నియమించింది.

బంగారం పట్టివేత

శంషాబాద్: వేర్వేరుగా నలుగురు ప్రయాణికులు అక్రమంగా తరలించేందుకు యత్నించిన బంగారాన్ని కస్టమ్స్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఈ నెల 10 అర్ధరాత్రి నుంచి 12వ తేదీవరక ఆయా ప్రయాణికుల నుంచి వీటిని స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. దుబాయ్ నుంచి వచ్చిన ఇద్దరు ప్రయాణికులు లగేజీల్లో దాచుకున్న గొలుసులు, బంగారు గాజులను స్వాధీనం చేసుకున్నారు.

నలువైపులా లాజిస్టిక్ హబ్స్



భారీఎత్తున భూసేకరణపై హెచ్‌ఎండీఏ కసరత్తు

- పలు ప్రాంతాల్లో వెయ్యి ఎకరాలను గుర్తించిన అధికారులు
- పేదలు, మాజీ సైనికులకు కేటాయించిన భూముల సేకరణ
- ఓఆర్‌ఆర్‌కు 5- 10 కి.మీ.లోపు లాజిస్టిక్ హబ్‌ల ఏర్పాటు
- అందుబాటులో రోడ్లు, ఇతర మౌలిక సదుపాయాలు

సాక్షి, రంగారెడ్డి జిల్లా: మహానగరం చుట్టూ వివిధ ప్రాంతాల్లో అన్ని మౌలిక సదుపాయాలతో లాజిస్టిక్ హబ్స్ ఏర్పాటుకు హెచ్‌ఎండీఏ భారీ కసరత్తును చేపట్టింది. ఇందుకోసం భూసేకరణపై దృష్టి సారించింది. ఔటర్‌కు సుమారు 5 నుంచి 10 కిలోమీటర్ల పరిధిలో మేడ్చల్, రంగారెడ్డి, సంగారెడ్డి జిల్లాల్లోని వెయ్యి ఎకరాలకు పైగా అసైన్డ్ భూములను అధికారులు గుర్తించారు. గతంలో మాజీ సైనికులు, పేదలకు ఇచ్చిన ఈ భూములు ఇప్పటి వరకు నిరుపయోగంగా ఉన్నాయి. మేడ్చల్ జిల్లా డబిల్లాపూర్‌లో సుమారు వందెకరాల భూమిని గుర్తించారు. బండమాదారంలో, రావల్‌కోట్‌లో వంద ఎకరాలు, పూడూరులో 130 ఎకరాల చొప్పున అసైన్డ్ భూములను అధికారులు గుర్తించారు. లాజిస్టిక్స్ కేంద్రాలుగా అభివృద్ధి చేసేందుకు అన్ని విధాలుగా అనుకూలంగా ఉన్నట్లు అధికారులు భావిస్తున్నారు.

- ఓఆర్‌ఆర్‌కు 10 కి.మీ లోపే ఉండడంతో భారీ వాహనాలు ఇక్కడకు చేరుకోవడం తేలిగ్గా ఉంటుంది. ఇక్కడ ఏర్పాటు చేసే గోడౌన్‌ల నుంచి వివిధ రకాల వస్తువులను నగరంలోకి రవాణా చేసేందుకు కూడా అంతర్గత రహదారులు కూడా అందుబాటులో ఉన్నట్లు అధికారులు తెలిపారు. డబిల్లాపూర్‌లో గుర్తించిన భూములకు రైల్వేస్టేషన్‌కు కేవలం కి.మీ దూరంలోనే ఉండడం గమనార్హం. మేడ్చల్ పట్టణ కేంద్రానికి కూడా ఇది 2 కి.మీ దూరంలోనే ఉంటుంది. సంగారెడ్డి జిల్లాలో మరో 807.01 ఎకరాలు. రంగారెడ్డి జిల్లాలో 212.21 ఎకరాల చొప్పున అసైన్డ్ భూములు లాజిస్టిక్ కేంద్రాల అభివృద్ధికి అనుకూలంగా ఉన్నాయి.

సకల సదుపాయాలతో..

- ప్రస్తుతం వివిధ రకాల వస్తువులతో నగరానికి చేరుకుంటున్న భారీ వాహనాలను నిలిపేందుకు, సరుకు నిల్వకు సరైన సదుపాయాలు లేవు. మరోవైపు వాహనాల రాకపోకలతో నగరంలోని రహదారులపై ఒత్తిడి పెరుగుతోంది. దీన్ని దృష్టిలో ఉంచుకొని ఇప్పటికే పలు చోట్ల అన్ని సదుపాయాలతో లాజిస్టిక్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. నగరం రోజు రోజుకూ శరవేగంగా విస్తరిస్తున్న దృష్ట్యా ఔటర్‌కు అన్ని వైపులా ఈ తరహా లాజిస్టిక్స్ హబ్స్‌ను విస్తృతంగా అభివృద్ధి చేసేందుకు హెచ్‌ఎండీఏ చర్యలు చేపట్టింది.
- భవిష్యత్తులో అందుబాటులోకి రానున్న రీజినల్ రింగ్ రోడ్డును కూడా దృష్టిలో ఉంచుకొని పలు ప్రాంతాల్లో వీటి ఏర్పాటు కోసం ప్రణాళికలను రూపొందించారు.ఈ లాజిస్టిక్ హబ్స్‌లో వివిధ రకాల వస్తువులను నిల్వ చేసేందుకు విశాలమైన గోదాములు, శీతల గిడ్డంగులతో పాటు వాహనాలను నిలిపేందుకు పార్కింగ్, హోటళ్లు తదితర సదుపాయాలు ఉంటాయి. ప్రస్తుతం రైతుల నుంచి భూములను సేకరించి లే అవుట్‌లను అభివృద్ధి చేసి విక్రయిస్తున్నట్లుగానే లాజిస్టిక్ హబ్స్ కోసం కూడా భారీ లే అవుట్‌లను అభివృద్ధి చేయాలని హెచ్‌ఎండీఏ భావిస్తోంది. విశాలమైన రోడ్లు, విద్యుత్, పార్కులు, పారిశుద్ధ్యం తదితర అన్ని సదుపాయాలను ఏర్పాటు చేస్తారు. ప్రస్తుతం నివాసయోగ్యమైన హైరైజ్ అపార్ట్‌మెంట్లు, కమర్షియల్ భవనాల కోసం ఆన్‌లైన్ బిడ్డింగ్ ద్వారా ఈ స్థలాలను విక్రయిస్తున్నట్లుగానే లాజిస్టిక్ హబ్స్ కోసం అభివృద్ధి చేసిన స్థలాలను కూడా విక్రయించనున్నారు.

రైతులకు 60 శాతం కేటాయింపు..

రైతులు, మాజీ సైనికుల నుంచి సేకరించనున్న అసైన్డ్ భూములను లాజిస్టిక్స్ హబ్‌ల ఏర్పాటుకు అనుకూలంగా అన్ని విధాలుగా అభివృద్ధి చేసిన తర్వాత రైతులకు 60 శాతం చొప్పున ఇచ్చి మిగతా 40 శాతం భూములను హెచ్‌ఎండీఏ తీసుకుంటుంది. ప్రస్తుతం వివిధ ప్రాంతాల్లో భూములను గుర్తించారు. త్వరలోనే భూయజమానులతో ఈ మేరకు ఒప్పందం ఏర్పాటు చేసుకోనున్నట్లు అధికారులు తెలిపారు.

ఆల్విన్ నుంచి.. అంతరిక్షం దాకా..!

మామకు మనమూ చుట్టాలమే



చంద్రయాన్-3కి కూకట్‌పల్లిలో తయారైన పరికరాలు

- మరోసారి చరిత్రలో నిలవనున్న 'నాగసాయి' కంపెనీ
- హర్షం వ్యక్తం చేస్తున్న ఆ కంపెనీ అధినేత బీఎస్ రెడ్డి

కూకట్‌పల్లి: చంద్రయాన్-3కు కూకట్‌పల్లిలో తయారు చేసిన పరికరాలను అమర్చటంతో ఈ ప్రాంతం మరోసారి చరిత్రలో నిలిచిపోయింది. ఇప్పటి వరకు యాభై సార్లు నాగసాయి ప్రెసిషన్ ఇంజినీర్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ఉపగ్రహాల తయారీలో కీలక పాత్ర పోషించింది. 1998 నుంచి ఇస్రోకు విడిభాగాలు అందజేస్తున్న ఈ సంస్థ చంద్రయాన్-3కు కూడా పరికరాల తయారీ కోసం రక్షణ శాఖ ఎంపిక చేయటం విశేషం. ఈ సంస్థ బ్యాటరీలు, ల్యాండర్, రోవర్, ప్రొపల్షన్ మాడ్యూల్ వంటి మాన్యుఫాక్చర్స్, మెకానికల్ బ్యాటరీ స్లీవ్స్ వంటి పరికరాలను అందజేశారు. గతంలో చంద్రయాన్‌తో పాటు ఇస్రో చేస్తున్న పరిశోధనల్లో కూకట్‌పల్లికి చెందిన నాగసాయి కంపెనీ అధినేత బి.ఎస్. రెడ్డి పరికరాలను అందజేశారు. నాగసాయి కంపెనీపై కేంద్ర రక్షణ శాఖ సంతృప్తి వ్యక్తం చేస్తూ ఆమోదముద్ర వేసింది.

దేశవ్యాప్తంగా పేరు ప్రఖ్యాతులు..

కూకట్‌పల్లి పారిశ్రామిక ప్రాంతం ప్రశాంత్‌నగర్‌లోని నాగసాయి ప్రెసిషన్ ఇంజినీర్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీకి పాతికేళ్ల చరిత్ర ఉంది. ఇప్పటి వరకు అనేక ప్రయోగాల్లో తనదైన పాత్ర పోషించి దేశవ్యాప్తంగా ఎంతో పేరు ప్రఖ్యాతులు సంపాదించింది. చంద్రయాన్-1, చంద్రయాన్-2 ప్రయోగాల్లో కీలకమైన ఆర్బిటర్, ల్యాండర్, రోవర్‌లకు సంబంధించిన పరికరాలను తయారు చేసింది. అత్యంత నాణ్యమైన నాజిల్స్‌తో పాటు గతంలో నాజిల్స్‌ను తయారు చేసేందుకు ఇజ్రాయిల్ నుంచి అల్యూమినియం తీసుకొచ్చి బాలానగర్‌లో తయారు చేసి విమానాల తయారీకి సంబంధించిన విడి పరికరాలను ఇక్కడి నుంచే సప్లయ్ చేయటం విశేషం. హెచ్‌ఏఎల్, బీఈఎల్‌తో పాటు యూఏఐ ఎయిర్‌క్రాఫ్ట్ వంటి సంస్థలకు విమానాల విడిభాగాలను అందజేసిన నాగసాయి కంపెనీ ఈసారి చంద్రయాన్-3తో పాటు ఆదిత్య-ఎల్1, గగన్‌యాన్‌లకు కూడా పరికరాలు అందజేసి రికార్డు సృష్టించింది.

అంచెలంచెలుగా ఎదిగి..

- నాగసాయి ప్రెసిషన్ ఇంజినీర్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ యజమాని నాగభూషణ్ రెడ్డి (బీఎస్ రెడ్డి) 40 ఏళ్ల క్రితం నగరానికి వచ్చి ఆల్విన్ కంపెనీలో ఉద్యోగం అనంతరం సొంతంగా కంపెనీ ఏర్పాటు చేసుకొని అంచెలంచెలుగా అభివృద్ధి చెంది అంతరిక్షంలో కూడా తన పాత్రను కనిపించేలా అభివృద్ధి చెందారు. 1982లో ఇంజినీరింగ్ పూర్తి చేసిన బీఎస్ రెడ్డి చిన్న తరహా పరిశ్రమలో ఉద్యోగం చేసి అనంతరం 1984లో బాలానగర్ సీఐటీడీలో ఎంటెక్ మెకానికల్ పూర్తి చేశారు. హైదరాబాద్ ఆల్విన్ కంపెనీలో ఉద్యోగంలో చేరి కొందరికి ఉపాధి కల్పించాలనే ఆలోచనతో 1994లో నాగసాయి కంపెనీని స్థాపించారు. అప్పటి నుంచి అనేక రకాలుగా ప్రయోగాత్మక వస్తువులు తయారు చేస్తూ రక్షణ శాఖ దృష్టిలో పడటం ఆయనకు పేరు ప్రఖ్యాతులు సంపాదించి పెట్టింది.
- నాసా, ఇస్రోలకు తమ కంపెనీ పరికరాలను అందజేయాలనే సంకల్పంతో వ్యయ ప్రయాసలకోర్చి కార్యాచరణ మొదలు పెట్టారు. బీఎస్ రెడ్డి నైపుణ్యంపై పలు దశల్లో పరీక్షలు నిర్వహించిన జాతీయ సంస్థలు ఆయనకు అవకాశమిచ్చాయి. అప్పటి నుంచి ఇప్పటి వరకూ 50 సార్లు అంతరిక్ష ప్రయోగాల్లో పరికరాలు అందజేసిన ఘనత బీఎస్ రెడ్డికి చెందుతుంది. దేశ, విదేశాలతో పాటు అంతరిక్షంలో కూడా కూకట్‌పల్లి ఖ్యాతిని ముందుకు తీసుకెళ్లిన బీఎస్ రెడ్డిని పలువురు అభినందిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రుడిపై మానవ మనుగడ ఏ విధంగా ఉందో తెలుసుకునే అవకాశంలో తన పాత్ర ఉండటం ఎంతో సంతోషంగా ఉందన్నారు. చంద్రయాన్-3ని నేడు ప్రయోగించనున్నారు. అందులో తాను తయారు చేసిన పరికరాలు బ్యాటరీల కోసం వాడే స్లీవ్స్‌ను ఇప్పటికే అమర్చినట్లు ఆయన తెలిపారు. చంద్రయాన్-3 విజయవంతమైతే భారత్ అరుదైన గౌరవం పొందుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

పాత పెన్షన్ అమలుకు ఐక్యపోరు

- సీపీఎస్ఈయూ జిల్లా అధ్యక్షుడు తాహేర్ అలీ

ఇబ్రహీంపట్నం రూరల్: పాత పెన్షన్ విధానం అమలు కోసం ఉద్యోగులు ఐక్యంగా పోరాటం చేయాలని కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయీస్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు ఎండీ తాహేర్ అలీ అన్నారు. కలెక్టరేట్ వద్ద పాత పెన్షన్ సాధన సంకల్ప రథయాత్ర వాల్‌పోస్టర్‌ను గురువారం ఉద్యోగులు, ఉద్యోగ సంఘాల నాయకులు ఆవిష్కరించారు .ఈ సందర్భంగా తాహేర్ అలీ మాట్లాడుతూ.. సీపీఎస్ విధానం పెన్షన్ స్కీంలా లేదని, ఇది ఒక కంపు పెన్షన్ విధానమని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం 2004లో తీసుకొచ్చిన ఈ జీవో ఉద్యోగస్తుల పాలిట శాపంగా పరిణమించిందని చెప్పారు. పాత పెన్షన్ సాధనకు ఉద్యోగ , ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షుడు దర్శన్‌గౌడ్, అసోసియేట్ అధ్యక్షుడు అశోక్, జిల్లా ప్రధాన కార్యదర్శి దూత కృష్ణ, కలెక్టరేట్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.



పాతపెన్షన్ సాధన సంకల్ప రథయాత్ర పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఉద్యోగులు



కేసు వివరాలను వెల్లడిస్తున్న డీసీపీ నారాయణరెడ్డి, చిత్రంలో నిందితుడు (ముసుగు ధరించిన వ్యక్తి)

సైకో కిల్లర్

- ఒంటరి మహిళలే లక్ష్యం.. అత్యాచారం ఆపై హత్య
- అందినకాడికి ఆభరణాలు దోచుకుంటున్న ఆగంతకుడు
- నిందితుడి అరెస్టు.. ఆభరణాలు, సెల్‌ఫోన్ స్వాధీనం
- వివరాలు వెల్లడించిన శంషాబాద్ డీసీపీ నారాయణరెడ్డి

షాద్‌నగర్‌రూరల్: అతనో సైకో కిల్లర్, ఒంటరి మహిళలే లక్ష్యంగా అత్యాచారం, ఆపై హత్య చేసి అందినకాడికి ఆభరణాలను దోచుకుంటాడు. ఇటీవల మహిళను అతిదారుణంగా హత్య చేసి ఆభరణాలను అపహరించిన సైకోను పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. గురువారం పట్టణ సీఐ ప్రతాప్‌లింగం ఆధ్వర్యంలో శంషాబాద్ డీసీపీ నారాయణరెడ్డి కేసు వివరాలను వెల్లడించారు. మహబూబ్‌నగర్ జిల్లా నవాబ్‌పేట మండలం, చౌడూరు గ్రామపంచాయతీ పరిధిలోని మెట్టుగడ్డతండాకు చెందిన జర్పులహీర్యా కల్లు తాగేందుకువచ్చే ఒంటరి మహిళలను లక్ష్యంగా చేసుకుంటాడు. కల్లు తాగించి మాయ మాట లు చెప్పి నిర్మానుష్య ప్రదేశానికి తీసుకువెళ్లి అత్యాచారం జరిపి ఆపై హత్యచేసి అందిన కాడికి దోచుకుంటాడు. ఈ నేపథ్యంలో ఈ నెల 8న వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండలం బంగరంపల్లికి చెందిన గంగమ్మ(40) హాజిపల్లి రోడ్డులోని కాంపౌండ్‌కు కల్లు తాగేందుకు వచ్చింది. గమనించిన హీర్యా.. గంగమ్మతో మాటలు కలిపాడు. మాయ మాటలుచెప్పి నిర్మానుష్య ప్రదేశానికి తీసుకువెళ్లాడు. ఆమెపై అత్యాచారం చేసి తలపై బండరాయితో మోది అతిదారుణంగా హత్య చేశాడు. ఆమె ఒంటిపై ఉన్న బంగారు ఆభరణాలను తీసుకున్నాడు. కాళ్ల కడియాలను తీసుకునే క్రమంలో యాక్సా బ్లేడ్‌తో కోసి దోచుకున్నాడు. ఈ హత్యోదంతం ఈ నెల 11న వెలుగు చూసింది.

మరో వృద్ధురాలిపై..

జర్పులహీర్యా మరో వృద్ధురాలిపై దాడిచేసి దోచుకున్నాడు. మహబూబ్‌నగర్ జిల్లా బాలానగర్ మండలం మోతీఘణపూర్ గ్రామానికి చెందిన వృద్ధురాలు రుక్కమ్మ(55) కల్లు తాగేందుకు వచ్చింది. ఆమెతో పరిచయం పెంచుకున్న హీర్యా కల్లు తాగించి తన ద్విచక్రవాహనంపై ఎక్కించుకొని వెళ్లాడు. ఫరూఖ్‌నగర్ మండలం ఎలికట్ట శివారులోని ఓ వెంచర్‌లోని తీసుకువెళ్లి అత్యాచారానికి పాల్పడ్డాడు. అనంతరం తలపై రాయితో దాడి చేయడంతో ఆమె స్పృహతప్పి పడిపోయింది. చనిపోయిందని అనుకొని ఆమె చెవులను కోసి కమ్మలు, ముక్కును కోసి ముక్కు పుడకలను, సెల్ ఫోన్, రూ 2వేల నగదును తీసుకుని పరారయ్యాడు. సాయంత్రం స్పృహలోకి వచ్చిన రుక్కమ్మ తీవ్ర గాయాలతో రోడ్డుపైకి రావడంతో ఈ ఘటన బయట పడింది.

24 గంటల్లో ఛేదన

షాద్‌నగర్ ప్రాంతంలో ఇద్దరు మహిళలపై జరిగిన వరుస ఘటనలను పోలీసులు సవాల్‌గా తీసుకున్నారు. సీసీఎస్, ఎస్ఓటీ, లా అండ్ ఆర్డర్, క్రైం బ్రాంచ్ పోలీసులు దర్యాప్తును ముమ్మరం చేశారు. సాంకేతిక ఆధారాలతో 24గంటల్లోనే నిందితుడి గుర్తించారు. నిందితుడి అరెస్టు చేసి ఆభరణాలను, సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించారు. కేసును ఛేదించిన పోలీసులను డీసీపీ నారాయణరెడ్డి అభినందించారు. సమావేశంలో సైబరాబద్ క్రై అడిషనల్ డీసీపీ నర్సింహారెడ్డి, సీసీఎస్ ఏసీపీ శశాంక్‌రెడ్డి, సీసీఎస్ శంషాబాద్ సీఐ వీరబాబు, ఎస్ఓటీ సీఐ సత్యనారాయణ, డీఐ భరత్‌కుమార్, ఎస్ఐ విజయ్, జాకీర్, మోహన్, వెంకట్, మోహన్, యాదగిరి, జాకీర్, రవి, రఫీ, పద్మచారి, సత్యనారాయణ, శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

చనిపోయిన ఎస్ఐకి బదిలీ ఉత్తర్వులు

దుండిగల్: చనిపోయి 35 రోజులైన ఓ ఎస్ఐని మరో పోలీస్‌స్టేషన్‌కు బదిలీ చేయడం విడ్డూరంగా ఉంది. దుండిగల్ పోలీస్ స్టేషన్‌లో సబ్ ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న బి.ప్రభాకర్‌రెడ్డి జూన్ 8న గుండెపోటుతో మృతి చెందారు. కాగా.. సైబరాబాద్ పరిధిలో 83 మంది సబ్ ఇన్‌స్పెక్టర్లను బదిలీ చేస్తూ కమిషనర్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ఇందులో ప్రభాకర్‌రెడ్డిని జీనోమి వ్యాలీ పోలీస్ స్టేషన్‌కు బదిలీ చేయడం గమనార్హం. సైబరాబాద్ పోలీసు అధికారుల నిర్లక్ష్యం వాట్సాప్ గ్రూపుల్లో చక్కర్లు కొట్టింది. అధికారులు వెంటనే దిద్దుబాటు చర్యలకు దిగి.. ప్రభాకర్ రెడ్డి పేరును తొలగించి మరోసారి ఉత్తర్వులు జారీ చేయడం గమనార్హం.

అతివేగం.. తీసింది ప్రాణం

- రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకుల దుర్మరణం
- మహేశ్వరం గేటు వద్ద ఘటన

మహేశ్వరం: అతివేగం ఇద్దరు యువకుల ప్రాణాలను బలిగొంది. పదిహేను నిమిషాల్లో గమ్యస్థానానికి చేరుకోవాల్సి ఉండగా.. రోడ్డు ప్రమాదానికి గురై మృతి చెందారు. ఈ ఘటన మహేశ్వరం గేటు సమీపంలో గురువారం చోటు చేసుకుంది. సీఐముని తెలిపిన వివరాల ప్రకారం.. హైదరాబాద్ కంచన్‌బాగ్ హఫీజ్‌బాబానగర్‌కు చెందిన మహ్మద్ హమీద్(18), మహ్మద్ సుజావుద్దీన్(18) స్నేహితులు. వీరు ఇంటర్ చదువుతున్నారు. మధ్యాహ్నం రెండు గంటల సమయంలో మహేశ్వరంలో ఉన్న తమ బంధువుల ఇంటికి బైక్‌పై వెళుతున్నారు. అహ్మద్ బైక్‌ను నడుపుతుండగా.. వెనకాల సుజావుద్దీన్ కూర్చున్నాడు. వేగంగా ఉన్న బైక్.. మహేశ్వరం గేటు సమీపంలో అదుపు తప్పి పక్కనే ఉన్న డివైడర్‌ను ఢీకొట్టింది. దీంతో బైక్‌పై ఉన్న వారిద్దరి తలలకు బలమైన గాయాలై అక్కడికక్కడే దుర్మరణం చెందారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు.. మృతుల జేబులో ఉన్న ఐడెంటీ కార్డులు పరిశీలించగా.. కంచన్‌బాగ్ హఫీజ్ బాబా నగర్‌కు చెందిన వారుగా గుర్తించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ రవీందర్ తెలిపారు. ప్రమాదంలో దుర్మరణం చెందిన ఇద్దరి యువకులు హెల్మెట్ ధరించకపోవడం.. అతివేగంతో దూసుకు రావడం వల్లే ప్రమాదం జరిగిందని స్థానికులు తెలిపారు.

నాటి చీకటి రోజులు మళ్లీ రావాలా?

- కాంగ్రెస్‌పై మంత్రి సబితారెడ్డి ధ్వజం
- రైతును కంటికి రెప్పలా కాపాడుతున్నాం
- ఉచిత విద్యుత్‌పై రేవంత్ వ్యాఖ్యలకు నిరసనగా ధర్నా



ధర్నా కార్యక్రమంలో మాట్లాడుతున్న మంత్రి సబితారెడ్డి

కందుకూరు: తెలంగాణలో రైతులకు ఎలాంటి కష్టాలు రాకుండా నిరంతరం కంటికి రెప్పలా ముఖ్యమంత్రి కేసీఆర్ కాపాడుతున్నాడని విద్యా శాఖ మంత్రి సబితారెడ్డి అన్నారు. పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి రైతులకు 3 గంటల విద్యుత్ చాలంటూ చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ గురువారం కందుకూరు చౌరస్తాలో మంత్రి ఆధ్వర్యంలో భారీ ఎత్తున ధర్నా, నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. 24 గంటల ఉచిత విద్యుత్ ఎందుకని అంటున్న రేవంత్ వ్యాఖ్యలపై మండిపడ్డారు. తెలంగాణ రాకముందు కరెంట్ కోతలు, ఎక్కడ చూసినా రైతుల బాధలే కనిపించేవని, నాటి చీకటి రోజులు మళ్లీ రావాలా అని ప్రశ్నించారు. రైతుల బాధలు తెలిసిన కేసీఆర్ సీఎంగా బాధ్యతలు చేపట్టిన తర్వాత వారి సంక్షేమానికి ఎనలేని కృషి చేస్తున్నారని వివరించారు. కరోనాలో సైతం దేశంలో ఎక్కడా లేనివిధంగా రైతుల వద్దకే వెళ్లి వరి ధాన్యం కొనుగోలు చేశారన్నారు. రైతు బంధు, రైతు బీమా వంటి పథకాలతో రైతులకు మేలు చేస్తున్నారని పేర్కొన్నారు. వడ్లు కొనకపోతే రైతుల పక్షాన ఢిల్లీలో కేసీఆర్ ధర్నా చేశారని గుర్తు చేశారు. కేసీఆర్ నుంచి రైతుల్ని దూరం చేయాలనే కాంగ్రెస్, బీజేపీలు కుట్రలు పన్నుతున్నాయని మండిపడ్డారు. ధరణి ఎత్తేస్తామని కాంగ్రెస్ చెబుతుంటే, బోరు మోటార్లకు మీటర్లు బిగిస్తామని బీజేపీ అంటుందని ఎద్దేవా చేశారు. తెలంగాణలో సురక్షితమైన పాలనతో భూముల ధరలు పెరిగాయన్నారు. ఇక్కడి పథకాలను ఇతర రాష్ట్రాల్లో అమలు చేయాలని రైతులు కోరుకుంటున్న విషయాన్ని గుర్తు చేశారు.

రైతులు సంతోషంగా ఉండటం ఇష్టంలేదా?

జెడ్పీ చైర్‌పర్సన్ తీగల అనితారెడ్డి మాట్లాడుతూ.. రైతులు సంతోషంగా ఉండటం రేవంత్‌రెడ్డికి ఇష్టం లేదన్నారు. మతిలేని విధంగా పిచ్చి వ్యాఖ్యలు చేస్తున్నారని మండిపడ్డారు. మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి మాట్లాడుతూ...రైతు లేనిది రాజ్యం లేదని, రైతుల గురించి మాట్లాడిన రేవంత్‌ను రైతులు తరిమికొడతారని హెచ్చరించారు. కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ రాష్ట్ర చైర్మన్ శ్రీధర్, జెడ్పీటీసీ బొక్క జంగారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎస్.సురేందర్ రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మన్నే జయేందర్, సీనియర్ నాయకులు బీర బాలకిషన్, అంజయ్య, కృష్ణరాంభూపాల్‌రెడ్డి, రాంరెడ్డి, నగేష్, లక్ష్మయ్య, రాజు, కామేష్‌రెడ్డి, చంద్రయ్య, దయాకర్ రెడ్డి, దీప్‌లాల్, వైస్ ఎంపీపీ సునీత, పీఏసీఎస్ చైర్మన్ చంద్రశేఖర్, మహిళా అధ్యక్షురాలు ఇందిర, జయమ్మ, యూత్ అధ్యక్షుడు, వర్కింగ్ ప్రెసిడెంట్ పవన్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

సొంతూరికి సబిత చేయూత


కొకుంట్లలో పర్యటిస్తున్న మంత్రి సబితారెడ్డి

చేవెళ్ల: మంత్రి సబితారెడ్డి సొంత ఊరికి నిధులను కేటాయిస్తూ అభివృద్ధికి కృషి చేస్తున్నారు. ఇందులో భాగంగా బుధవారం రాత్రి ఆమె గ్రామంలో పర్యటించి అభివృద్ధి పనులను పరిశీలించారు. మంత్రి ఇంటింటి వద్ద ఆగి వారిని అప్యాయంగా పేరుతో పిలుస్తూ పలకరించారు. వృద్ధులతో మాట్లాడి పెన్షన్‌లు వస్తున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. గ్రామస్తులు చెప్పిన పలు సమస్యలపై అక్కడి నుంచే సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. మూడున్నకోట్ల నిధుల ఎన్‌సీసీ సంస్థ ద్వారా కేటాయించి గ్రామంలో మొత్తం సీసీ రోడ్లు వేయిస్తున్నట్లు చెప్పారు. ఈ సీసీ రోడ్లతో గ్రామానికి ఒక కొత్త కళ వస్తుందని చెప్పారు. ఇప్పటికే గ్రామానికి అరబిందో కంపెనీ సహకారంతో సీఎస్‌ఆర్ నిధులు దాదాపు కోటి రూపాయలతో పాఠశాలకు అదనపు తరగతి గదులు, మరుగుదొడ్లు, పర్నీచర్ , పలు రకాల సౌకర్యాలును కల్పించడం జరిగిందన్నారు. దీంతో పాటు విద్యాశాఖ తరపున ప్రత్యేకంగా లైబ్రరీ, రీడింగ్ రూమ్‌లను ఏర్పాటు చేయించినట్లు చెప్పారు. మన ఊరు– మన బడి కింది రూ.26లక్షలతో అదనపు గదులు నిర్మించడం జరిగిందని చెప్పారు. పిల్లలు ఆడుకోవటానికి పార్కు, ఓపెన్ జిమ్‌లను సైతం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. గ్రామంలో పర్యటిస్తున్న సమయంలో పలువురు ప్రజలు గృహలక్ష్మి పథకం కింద ఇళ్లు మంజూరు చేయాలని కోరగా మంత్రి సానుకూలంగా స్పందించారు. ఆమె వెంట గ్రామ నాయకులు గోపాలకృష్ణ, నాగార్జున్‌రెడ్డి, మల్లారెడ్డి, నాగులు, కుమార్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

పద్నాలుగేళ్లుగా ప్రహరీకే పరిమితం

- అభివృద్ధికి నోచుకోని మినీస్టేడియం
- క్రీడాకారులకు అందుబాటులోకి రానివైనం
- పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు


ప్రహరీ నిర్మాణం పూర్తయిన మినీస్టేడియం

మొయినాబాద్: క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని, గ్రామానికో క్రీడామైదానం ఏర్పాటు చేస్తున్నామని ప్రభుత్వం గొప్పలు చెబుతున్నా క్షేత్రస్థాయిలో మాత్రం పరిస్థితి అందుకు భిన్నంగా ఉంది. పద్నాలుగేళ్ల క్రితం నిర్మించిన మినీస్టేడియం ప్రహరీ గోడకే పరిమితమైంది. అభివృద్ధికి నోచుకోక.. క్రీడాకారులకు అందుబాటులోకి రాకుండా పోయింది. క్రీడలు, క్రీడాకారుల అభివృద్ధిపై ప్రసంగాలు చేసే అధికారులు, ప్రజా ప్రతినిధులు మాత్రం ఈ మినీ స్టేడియాన్ని పట్టించుకోవడం లేదు. మొయినాబాద్ మండలం సమీపంలో మినీస్టేడియం ఏర్పాటుకు 2009లో అప్పటి ప్రభుత్వం పెద్దమంగళారం రెవెన్యూలోని సర్వే నంబర్ 356, 359లో 5 ఎకరాల ప్రభుత్వ భూమిని కేటాయించింది. మినీస్టేడియం నిర్మాణానికి రూ.40 లక్షల నిధులను కూడా మంజూరు చేసింది. ఆ నిధులతో చుట్టూ ప్రహరీ గోడను నిర్మించారు. అక్కడితో పనులు నిలిపేశారు.

వినియోగంలోకి రాని వైనం

మొయినాబాద్‌లో నిర్మించిన మినీస్టేడియం పద్నాలుగేళ్లుగా వినియోగంలోకి రాలేదు. ప్రహరీ గోడ మాత్రమే నిర్మించి వదిలేయడంతో మైదానం క్రీడలకు అనుకూలంగా లేదు. మైదానంలోని గుంతలు ఉండడంతో వాటిని చదును చేయకుండా వదిలేశారు. క్రీడాకారులకు భవనం, చూసేవారికి పెవిలియన్ నిర్మించలేదు. దీంతో అక్కడ క్రీడాకారులు ఆడే పరిస్థితి లేదు.

ప్రైవేట్ మైదానాలకు క్రీడాకారులు..

క్రీడాకారులు ప్రైవేట్ మైదానాలకు వెళ్తున్నారు. ఇటీవలి మండలంలో ప్రైవేటు క్రీడామైదానాలు విపరీతంగా పెరిగాయి. వాటిలో ఆడేందుకు క్రీడాకారులు రూ.5–10 వేలు చెల్లిస్తున్నారు. డబ్బులు కట్టలేని పరిస్థితిలో ఉన్న పేద కుటుంబాలకు చెందిన క్రీడాకారులు తమ క్రీడలను కొనసాగించలేక పోతున్నారు.

పట్టించుకోని ప్రజాప్రతినిధులు, అధికారులు

క్రీడాకారులకు మినీస్టేడియం అందుబాటులోకి తేవాలనే ఆకాంక్షతో అప్పటి ప్రభుత్వం నిధులు కేటాయించి కొంత వరకు పనులు చేపట్టిన ఆ తరువాత వచ్చిన బీఆర్‌ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదు. రాష్ట్రం ఏర్పడి సుమారు పదేళ్లు కావస్తున్నా మినీస్టేడియం అభివృద్ధికి ప్రభుత్వం నిధులు మంజూరు చేయలేదు. స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు సైతం తమకేమి పట్టనట్లుగా మిన్నకుండిపోయారు.

మినీస్టేడియాన్ని అందుబాటులోకి తేవాలి



క్రీడాకారులను ప్రోత్సహిస్తున్నామని ప్రభుత్వం పదే పదే చెబుతుంది. కానీ, గ్రామీణ ప్రాంతంలోని క్రీడాకారుల కోసం మినీస్టేడియాన్ని అందుబాటులోకి తేవడం లేదు. ఇప్పటికే ప్రహరీ నిర్మాణం పూర్తయింది. కావునా, మరికొన్ని నిధులు కేటాయిస్తే మినీస్టేడియాన్ని అందుబాటులోకి తీసుకురావచ్చు.

– కేబుల్ రాజు, మొయినాబాద్

అభివృద్ధి చేయిస్తాం



క్రీడలు, క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ప్రతి గ్రామంలో క్రీడామైదానాలు ఏర్పాటు చేస్తుంది. మొయినాబాద్ మండల కేంద్రంలో మినీస్టేడియం నిర్మాణం అర్ధాంతరంగా నిలిచిపోవడంతో అభివృద్ధికి నోచుకోలేదు. ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి త్వరలోనే అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తాం.

– గునుగుర్తి నక్షత్రం, ఎంపీపీ, మొయినాబాద్

రైతు ద్రోహి రేవంత్‌రెడ్డి

ఎమ్మెల్యే కాలె యాదయ్య


రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేస్తున్న ఎమ్మెల్యే, నాయకులు

చేవెళ్ల: రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ వద్దు అంటూ అనుచిత వ్యాఖ్యలు చేసిన రైతు ద్రోహి పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి అని ఎమ్మెల్యే కాలె యాదయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం పార్టీ ఆదేశాల మేరకు చేవెళ్ల, శంకర్‌పల్లి మండల కేంద్రాల్లో రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసి నిరసనలు తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు రైతులను చులకనగా చూస్తున్నాయని వాపోయారు. సీఎం కేసీఆర్ రైతు ఉన్నతికి రైతుబంధు, రైతుబీమా పథకాలు ప్రవేశపెట్టారన్నారు. రైతులకు ఉచిత కరెంట్ ఇస్తే తప్పా.. కరెంట్ 3 గంటలు ఇస్తే సరిపోతుందని రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు సరికాదన్నారు. రేవంత్‌రెడ్డికి రైతులే సరైన గుణపాఠం చెబుతారని మండిపడ్డారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్‌పార్టీ నాయకులు రమణారెడ్డి, ప్రభాకర్, నర్సింలు, రాంరెడ్డి సాయినాథ్, వెంకటేశ్, రాజు, జైపాల్‌రెడ్డి, రాఘవేందర్, రాంప్రసాద్, నరేందర్, శంకర్‌పల్లి నాయకులు ఎంపీపీ గోవర్ధన్‌రెడ్డి, సాత ప్రవీణ్, పాపరావు, వాసుదేవ్‌కన్న, కార్యకర్తలు పాల్గొన్నారు.

యువకుడు అదృశ్యం


సొహేల్ షరీఫ్(ఫైల్)

పహాడీషరీఫ్: యువకుడు అదృశ్యమైన ఘటన పహాడీషరీఫ్ పోలీస్‌స్టేషన్ పరిధిలో గురువారం చోటు చేసుకుంది. ఎస్సై వెంకటేశ్వర్లు తెలిపిన వివరాల ప్రకారం.. పహాడీషరీఫ్‌కు చెందిన మహ్మద్ సొహేల్ షరీఫ్(22) 9వ తేదీన తెల్లవారు జామున ఇంట్లో చెప్పకుండా బయటకు వెళ్లి తిరిగి రాలేదు. ఆచూకీ కోసం ఎంత వెతికినా ఫలితం లేదు. దీంతో అతని తల్లి మహమూనా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

క్రీడలతో ఆరోగ్యం మెరుగు



విజేత జట్టుకు బహుమతి అందజేస్తున్న పర్వతాలు

సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు పర్వతాలు

మొయినాబాద్: క్రీడలతో ఆరోగ్యం మెరుగుపడుతోందని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు పానుగంటి పర్వతాలు అన్నారు. రెండు నెలలుగా నిర్వహిస్తున్న ఎంపీఎల్ సీజన్–5 క్రికెట్ టోర్నమెంట్ గురువారం ముగిసింది. టోర్నమెంట్‌లో 12 జట్లు పాల్గొన్నాయి. మస్కట్ ఎలెవెన్, ఇమామ్ కన్‌స్ట్రక్షన్ జట్లు ఫైనల్‌కు చేరాయి. ఫైనల్ మ్యాచ్‌లో ఇమామ్ కన్‌స్ట్రక్షన్ జట్టు విజయం సాధించింది. సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు పర్వతాలు ముఖ్యఅతిథిగా హాజరై బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యువత క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలన్నారు. ఇలాంటి టోర్నమెంట్లు క్రీడాకారుల ప్రతిభను పెంచుకోవడానికి ఉపయోగపడతాయని సూచించారు. కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి శ్రీనివాస్, నాయకులు కిషన్‌రావు, జంగయ్య, చంటి తదితరులు పాల్గొన్నారు.

గుర్తు తెలియని వాహనం ఢీకొని యువకుడి మృతి

కొత్తూరు: గుర్తుతెలియని వాహనం ఢీకొని ఓ యువకుడు మృతి చెందిన ఘటన కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని తిమ్మాపూర్‌లో జాతీయ రహదారి చేగూరు కూడలీ వద్ద గురువారం చోటు చేసుకుంది. ఎస్‌ఐ శంకర్ వివరాల ప్రకారం.. షాబాద్ మండలం కేసారానికి చెందిన సందీప్(25) హైదరాబాద్‌లో నివాసం ఉంటూ కారు డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. ఈ నెల 12న గ్రామంలో తమ బంధువుల అంత్యక్రియలకు హాజరై తిరిగి బైకుపై హైదరాబాద్‌కు బయలుదేరాడు. మార్గమధ్యలో తిమ్మాపూర్ వద్ద జాతీయ రహదారి చేగూరు కూడలీ వద్దకు రాగానే వెనకాల నుంచి వేగంగా వచ్చిన గుర్తు తెలియని వాహనం ఢీకొని సందీప్ అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న పోలీసులు బంధువులకు సమాచారం ఇచ్చి పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని షాద్‌నగర్ కమ్యూనిటీ ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్‌ఐ తెలిపారు

మహిళపై రౌడీషీటర్ అసభ్యప్రవర్తన

- పోలీసులకు ఫిర్యాదు
- పురుగుల మందు తాగి మహిళ ఆత్మహత్యాయత్నం
- హుటాహుటిన ఆస్పత్రికి తరలించిన పోలీసులు


చికిత్సపొందుతున్న బాధితురాలు పుణ్యవతి

నందిగామ: ఓ మహిళపై అసభ్యప్రవర్తించిన ఓ రౌడీషీటర్‌తో పాటు మరో ఇద్దరిపై కేసు నమోదైన ఘటన నందిగామ పోలీస్ స్టేషన్‌లో గురువారం చోటు చేసుకుంది. ఇన్‌స్పెక్టర్ సురేష్ కథనం ప్రకారం వివరాలు.. మండలంలోని మోదళ్లగూడ గ్రామానికి చెందిన కటికె పుణ్యవతి తన భర్త, పిల్లలతో కలిసి తల్లిగారి ఇంట్లో ఉంటుంది. బుధవారం పని నిమిత్తం బయటకు వెళ్లి మధ్యాహ్నం ఇంటికి వెళ్లిన పుణ్యవతి ఇంట్లో తన తల్లితో పాటు మరో వ్యక్తి లక్ష్మయ్యగౌడ్ అసభ్యకరమైన స్థితిలో కనపడ్డారు. దీంతో మనస్తాపానికి గురైన పుణ్యవతి పురుగుల మందు తాగడానికి ప్రయత్నించగా గ్రామస్తులు అడ్డుకున్నారు. లక్ష్మయ్యగౌడ్‌తో పాటు తనతల్లికి గ్రామానికి చెందిన రౌడీషీటర్ యాదగిరిరెడ్డితో కూడా అక్రమ సంబంధం కొనసాగుతుంది. వీరు తనను కూడా వేధిస్తున్నారని, తల్లి కూడా వారికి సహకరిస్తుందని బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసిన ఇన్‌స్పెక్టర్ సురేష్ గురువారం సాయంత్రం విచారణ నిమిత్తం మోదళ్లగూడ గ్రామానికి చేరుకున్నారు. విచారణ చేస్తున్న సమయంలో తల్లికూతుళ్ల మధ్య తలెత్తిన వివాదంతో మనస్తాపానికి గురై పుణ్యవతి పురుగుల మందు సేవించింది. ఇది గమనించిన పోలీసులు హుటాహుటిన సదరు మహిళను షాద్‌నగర్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కాగా, ఈ విషయమై రౌడీషీటర్ యాదగిరిరెడ్డి, లక్ష్మయ్యగౌడ్, బాధితురాలి తల్లి సక్కుబాయిపై కేసు నమోదు చేసినట్లు ఇన్‌స్పెక్టర్ సురేష్ తెలిపారు.

‘కుష్టు’ నివారణకు ప్రత్యేక చర్యలు

- జిల్లా అధికారి డాక్టర్ అరుణ
- కుష్టు వ్యాధిపై అవగాహన సదస్సు


పాదరక్షలను అందజేస్తున్న జిల్లా లెప్రసీ అధికారి డాక్టర్ అరుణ

షాద్‌నగర్: కుష్టు వ్యాధి నివారణకు అందరూ కృషి చేయాలని జిల్లా లెప్రసీ అధికారిణి డాక్టర్ అరుణ అన్నారు. గురువారం పట్టణంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అసిస్టెంట్ పారామెడికల్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నిర్వహించిన కుష్టు వ్యాధిపై అవగాహన సదస్సులో ఆమె మాట్లాడారు. కుష్టు వ్యాధి మైక్రో బ్యాక్టీరియం లెప్రే అనే సూక్ష్మక్రిమి ద్వారా సోకుతోందని చెప్పారు. ఈ వ్యాధి సోకిన వారికి స్పర్శ కోల్పోవడంతో పాటు చర్మం మొద్దుబారడం, చర్మంపై ఎరుపు, తెలుపు రంగుల మచ్చలు ఏర్పడుతాయని పేర్కొన్నారు. ఇది వంశపార్యపరంగా మరొకరికి సోకుతుందన్నారు. ఈ వ్యాధి సోకిన వారికి కనుబొమ్మలు రాలిపోవడం, చేతులు, కాళ్లలో తిమ్మిర్లు, పక్షవాతం, బొబ్బలు, ఒంటిపై గడ్డలు కాయలు, ముక్కు నుంచి రక్తం రావడం వంటి లక్షణాలు ఉంటాయన్నారు. ఇలాంటి లక్షణాలు ఉన్నవారు వెంటనే సమీపంలో ఉన్న ప్రభుత్వ ఆస్పత్రికి వెళ్లి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. కుష్టు వ్యాధి నివారణ కోసం వైద్య ఆరోగ్య శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టిందని ఆమె వివరించారు. కుష్టు వ్యాధిగ్రస్తులను గుర్తించి వారికి ఉచితంగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో మందులను అందజేస్తున్నట్లు తెలిపారు. ఆరునెలల నుంచి ఏడాది వరకు మందులు వాడితే ఈ వ్యాధి పూర్తిగా నయం అవుతుందని తెలిపారు. ఈ వ్యాధితో అంగవైకల్యం ఏర్పడితే శస్త్ర చికిత్స చేయవచ్చని చెప్పారు. కుష్టు వ్యాధి నివారణకు సమాజంలో అన్ని వర్గాల ప్రజలు కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా కుష్టు వ్యాధిగ్రస్తులకు పాదరక్షలు, మందుల కిట్లను ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ శ్రీనివాసులు, డాక్టర్ సాధిక్, పారామెడికల్ అధికారిణి సులోచన, శ్రీనివాస్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, చంద్రశేఖర్ ఆజాద్, వెంకటేశ్వర్లు, బాబురావు, శిరీష పాల్గొన్నారు.

ఎక్సైజ్ పోలీసుల దాడులు


బెల్లం పానకాన్ని పారబోస్తున్న పోలీసులు

యాచారం: మండలంలోని తక్కళ్లపల్లి తండాలో గురువారం ఇబ్రహీంపట్నం ఎక్సైజ్ పోలీసులు దాడులు నిర్వహించారు. తండాల్లో నాటు సారా తయారీ చేస్తున్నట్లు సమాచారం మేరకు సీఐ శ్రీనువాస్‌రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు పలు ఇళ్లల్లో, వ్యవసాయ బావుల వద్ద దాడులు నిర్వహించి 300 లీటర్ల బెల్లం పానకాన్ని స్వాధీనం చేసుకొని పారబోశారు. మళ్లీ నాటుసారా తయారీ చేస్తే కేసులు నమోదు చేసి జైలుకు పంపిస్తామని సీఐ హెచ్చరించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జగదీష్ ఉన్నారు.

మూడు ద్విచక్ర వాహనాల సీజ్

అబ్దుల్లాపూర్‌మెట్: నంబర్ ప్లేట్లు, సరైన పత్రాలు లేకుండా నడుపుతున్న మూడు ద్విచక్ర వాహనాలను అబ్దుల్లాపూర్‌మెట్ పోలీసులు గురువారం సీజ్ చేశారు. స్థానిక సీఐ మన్మోహన్ ఆదేశాల మేరకు గురువారం పోలీస్‌స్టేషన్ పరిధిలో స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా వాహనాలు తనిఖీ చేసినట్లు ఎస్‌ఐ కరుణాకర్‌రెడ్డి పేర్కొన్నారు. పత్రాలు, నంబర్ ప్లేట్లు లేని వాహనాలను సీజ్ చేసినట్లు తెలిపారు. వాహనాలకు సంబంధించిన ధ్రువీకరణ పత్రాలు, నంబర్ ప్లేట్లు తప్పనిసరిగా ఉండాలని, లేని పక్షంలో వాహనాలను సీజ్ చేయడంతో పాటు వ్యక్తులపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

ఇంటి పన్నుల తగ్గింపుపై మంత్రి మోసం

- డీసీసీ అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి
- మీర్‌పేట కార్పొరేషన్ కార్యాలయం ఎదుట కాంగ్రెస్ ధర్నా


ధర్నాలో మాట్లాడుతున్న డీసీసీ అధ్యక్షుడు నర్సింహారెడ్డి

మీర్‌పేట: కార్పొరేషన్‌లో ఇంటి పన్నులు తగ్గిస్తామని హామీ ఇచ్చి మంత్రి సబితారెడ్డి మోసం చేశారని రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చల్లా నర్సింహ రెడ్డి ఆరోపించారు. మీర్‌పేటలో పెరిగిన ఇంటి పన్నులకు వ్యతిరేకంగా గురువారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జిల్లెలగూడ నుంచి కార్పొరేషన్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి ధర్నా చేపట్టారు. ధర్నాకు ముఖ్యఅతిథిగా హాజరైన నర్సింహారెడ్డి మాట్లాడారు. ఇంటి పన్నులను తగ్గిస్తామని గతంలో మంత్రి కౌన్సిల్ సమావేశంలో, కాలనీల సంక్షేమ సంఘాల ప్రతినిధులతో జరిగిన సభలోనూ హామీ ఇచ్చి ప్రజలను మభ్యపెట్టారని దుయ్యబట్టారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను గెలిచిన తరువాత పార్టీ మారిన మంత్రి హామీలను మరిచిపోయారని, తన రాజకీయ స్వార్థం కోసమే పార్టీ మారడం జరిగిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్పొరేషన్ సిబ్బంది పన్నులు కట్టకపోతే నల్లా, డ్రైనేజీ, విద్యుత్ కనెక్షన్‌లు కట్ చేస్తామని ప్రజలను బెదిరింపులకు గురిచేస్తున్నారని మండిపడ్డారు. ఇద్దరు కార్పొరేటర్లు ఉన్న కాంగ్రెస్ పార్టీ పన్నులపై పోరాటం చేస్తుంటే, 16 మంది ఉన్న బీజేపీ స్పందించడం లేదని, బీజేపీ–బీఆర్‌ఎస్ రెండు పార్టీలు ఒకే గూటి పక్షులని ఆయన విమర్శించారు. ప్రజా సమస్యలపై పోరాటాలు చేస్తుంటే పోలీసులు అడ్డుకుని ఇబ్బందులకు గురిచేయడం సరి కాదన్నారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీఫ్లోర్ లీడర్ జంగారెడ్డి, కార్పొరేటర్లు కవితాబాల్‌రెడ్డి, మౌనిక శ్రీశైలం, నాయకులు సురేందర్‌రెడ్డి, యాదయ్య, హైమద్‌భాయ్, వెంకటేష్‌గౌడ్, వెంకటేష్ గౌడ్, మల్లారెడ్డి, భూపాల్‌రెడ్డి, శ్రీనివాస్, మాధవాచారి, అరుణాదేవి, ఎన్‌ఎస్‌యూఐ నేతలు ఉన్నారు.